# బ్రతకటానికో దారి

మాదిరెడ్డి సులోచన

వెంకన్నబాబు రిటైర్ అయ్యారు. య్యారనే చెప్పాలిగాని ప్రభుత్వం ఏర్ప సంగా చేయించిందంటే ఆయనకు చాలా పం వస్తుంది.

"ఏమిటోయ్! మహా ఇదిగా మాట్లా తారు! కావాలంటే టార్చి ఇస్తాను. వెతికి గాపిం చండి ఒక్కమనిషి అంటే ఒకే షిని న్యాయంగా ఉన్నవాడిని...." అంటార మన.

"ఒక్కరేంటి చాలా మందిని చూపిస్తాను." అనబోయిన అతనింట్లో అ సన్న గోపాలరావు. నోట్లో మాట, నోట్లో ఆగిపోతుంది. వెంకన్నబాబు స్వభావము రిగిన వాడు కాబట్టి తలూపుతాడు. ఈ కాలంలో అద్దె ఇల్లు దొరకటం చాలా కష్టం. ఉద్యోగవ నా లంచమో. రికమండేషనో పెట్టి సంపా ంచ వచ్చు. కాని ఇల్లు దొరకటం మాత్రం హా యజ్ఞం. 'సెక్యులరిజమ్' గూర్చి మూడుగ టలు ఉపన్యాసం ఇచ్చే పెద్దలే, ఇల్లు అ చ్చే టప్పుడు వర్ణాంక ప్రశ్నలు వేస్తారు.

"మీరు ఏ కులస్తులు?"

"మేము బ్రాహ్మణులకయితేనే ఇస్తా."

"మీకు వివాహమయిందా, కుటుంబం న్న వారికే ఇస్తాం." ఇలాంటి ప్రశ్నలతో ప్రా లు తీస్తారు. వెంకన్నబాబు ఇల్లు ఇరుకే అ నా కాస్త సెంటర్లో వుందని అందరికి చ్చు తుంది. నేనూ ఒకప్పుడు ఆ ఇంట్లో టా నంపాదించాలని తాపత్రయ పడిన వ నే. బ్రాహ్మణత్వము లేక సంపాదించలేక క్క ఇంట్లో ఉంటున్నాను. ఆ రోజు ఆయన చ్చి ఏదో చెప్పారు.

"ఏమిటో సెలవిస్తున్నారు?" అన్నా ను. ఆయన ముఖం విప్పారింది. మా ఇంటికి చ్చే వాడు. ఆయనకు మా ఇంట్లో కనిపించే ఆక ణ ఏమిటబ్బాని ఆరా తీస్తే వార్తా పత్రికలని లు స్తుంది. వస్తూనే పత్రిక పట్టుకుని చూచి, రి కొట్టాడు.

"వీళ్ళ బొంద రిటైరుమెంటు, దీ ల్ల లాభం ఏమిటి?"

"నిజమేనండీ. దీనివల్ల లాభం ు. ఆస్తులు కూడా జప్తు చేస్తే బావుండున" అన్నాను. అతను కొర, కొర చూచాడు. ఇది వరకయితే ఉపన్యాసం దంచి, మా నోర్లు మూయించేవాడు. కాని ఇప్పుడు కాస్త తగ్గాడు. ముఖం చిట, పట లాడించుకుంటూ లేచాడు.

"ఉండండి కాఫీ త్రాగి వెడుదురు," శ్రీమతి కేక విని ఆయన కూర్చున్నాడు. ఆయనలో మరో బలహీనత ఉంది. మీరేం అన్నా చాలు, యెంత నొచ్చుకున్నా చాలు. ఒక కప్పు కాఫీ ఇస్తే చాలు అన్నీ మరిచిపోతాడు. ఆయన కాఫీ త్రాగి వెళ్ళిపోయాడు.

"కుటుంబ నియంత్రణ ఉల్లంఘించిన మహానుభావుడు. ఇంకా చదువుకునే పిల్లలున్నారు. వారి వివాహాలు కావాలి. జీతం, పైన రాబడి వచ్చేటప్పుడే కటకటలాడి పోయేవాడు...." అన్నాను జాలి చూపుతూ.

"మీరేం దిగులు పడకండి. అతను బ్రతుక నేర్చిన వాడు. రేపీపాటికి బ్రతుకు తెరువుకో మార్గం వెతుక్కుంటాడు." అన్నది శ్రీమతి.

ఆ తరువాత పదిరోజులు చాలా బిజీగా గడిచిపోయాయి. అలసటగా ఇంటికి రావటం, నిదురపోవటంతో సరిపోయింది. ఆ రోజు ఆదివారం ప్రొద్దుటే లేచి టీ త్రాగుతూ పేపర్ చూస్తున్నాను. దాదాపు ప్రతి ఆదివారం నేనలా కూర్చోగానే వెంకన్నబాబు వచ్చేవాడు.

"అమ్మాయ్ ఆ చేత్తోనే కాసిన్ని వేడి నీళ్లు ఇలా పొయ్యి మీ పిన్నిగారింకా కుంపటి విసురుతుంది." అంటూ చనువుగా వచ్చి. కూర్చుని పేపర్లోని మధ్య నున్న భాగం తీసుకునే వాడు. అలాంటిది యెనిమిది కావస్తున్నా ఆయన జాడ కనిపించలేదు. మనము కొన్ని విషయాలలో యాంత్రికంగా తయారవుతాం. ఆదివారం పేపరు అలా ఒంటరిగా చదివితే ఏదో వెలితిగా అనిపించింది. మాటి, మాటికి, నా కళ్ళు గుమ్మం వైపుకు చూడసాగాయి. అతను మాత్రం రాలేదు. యెనిమిది దాటితే రాడని నిశ్చయించుకుని లేచి స్నానానికి వెళ్ళాను.

సాయంత్రము సినిమాకు వెడదామని నేను శ్రీమతి ఇద్దరు పాపల్ని తీసుకుని బయలుదేరాము. ఒక యువతి కుర్రవాడిని భుజమ్మీద వేసుకుని వచ్చింది.

"యెవరు కావాలమ్మా?" అడిగాను. మా ఇంట్లో బయలుదేరే సమయానికి నా కోపమో, శ్రీమతి కోపమో యెవరో ఒకరు రావటం పరిపాటి. నాకు ఉత్తమ్ కుమార్ అంటే చాలా ఇష్టం. అతని సినిమా ఆడుతుంది. చూడటం కుదరదేమో అనుకున్నాను.

"భగవాన్ వెంకన్న బాబుగారిల్లు ఇదేనా?"

"భగవాన్...." ఆశ్చర్యంగా చూచాను.

"అవునండీ. ఈ చెత్తకుండీ యెదురుగా అని చెప్పారు."


"భగవాన్ అని తెలియదుగాని వెంకన్న బాబు ప్రక్క ఇంట్లో ఉంటున్నారని చూపాను. ఆమె వెళ్ళిపోయింది. తేలికగా నిట్టూర్చి సినిమాకు బయలుదేరాము.

రాత్రి సినిమా నుండి వచ్చి భోజనాలు చేశాక, బయటికి వచ్చాను. రక, రకాల గొంతులు భజనలు పాడుతున్నారు. అది వెంకన్నబాబుగారింటినుండే.ఏమీ అర్థంకాలేదు. ఆయన రాకుండానే మరోవారం రోజులు గడిచాయి. ఒక రోజు సాయంత్రము వెంకన్న బాబు ఇంటి ముందునుండి సామానుతో ఉన్న నిండు లారీ కదిలింది. ఆయనింట్లో అద్దెకుండే వారి సామాను రిక్షాకే సరిపోతుంది. కాదు కూడదని బట్టలు తట్టలు జమ చేసుకుంటే బండిలో తీసుకు వెళ్ళవచ్చు. లారీ వచ్చిందేం చెప్మా! అనుకుంటున్నాను. ఆయనే వచ్చారు.

"చూడవోయ్ వాసూ, కాస్త ఇల్లు కనిపెట్టి ఉండు. నేను మలక్ పేటలో ఉన్న మాప్లాటులో ఆశ్రమము నిర్మించుకుని ఉంటున్నాను." అన్నాడు.

"చదువుకునే పిల్లలున్నారు కదా. వారికి దూరం అవుతుంది."

"ఎంత వెర్రివాడవోయ్! నేను కాలేజీలో చదువుతుండగా కొండపల్లి నుండి విజయవాడ వెళ్ళే వాడిని. సిటీ బస్సులున్నాయిగా. అమ్మాయ్ యిన్ని వేన్నీళ్ళు...." అన్నాడు. అయిదు నిమిషాల్లో శ్రీమతి ముగ్గురికీ కాఫీ తెచ్చింది. తనూ మాతోనే కాఫీ త్రాగింది. మరోసారి జాగ్రత్తలు చెప్పి ఆయన వెళ్ళిపోయారు.




అక్కడే నిల్చున్నాం ఇద్దరం.

"అంతా యెత్తులెండి. తనుండే పోర్షనుకు ఏ రెండు వందలో అద్దెవస్తుందని...." శ్రీమతి అన్నది.

"అదేం కాదండోయ్ రమాదేవిగారూ." ఉత్సాహంగా వచ్చాడు గోపాలరావు. అతన్ని చూస్తే పాము పడగనీడలో జీవించే మనిషిలా ఉండేవాడు. ఈ రోజు హాయిగా నవ్వుతున్నాడు.

"ఆయన భగవాన్ వెంకన్న బాబుగా మారాడు. మనము గుర్తించటం లేదు సరి కదా, ఈ వీధిలోవారు, వచ్చే భక్తులకు పిసినారి వెంకన్నబాబు అని చెబుతున్నారట." అన్నాడు నవ్వుతూ.

"అతను భగవాన్ వెంకన్నబాబుగా ఎప్పుడు మారాడు?"

"మీరీ మధ్య మా కాంపౌండులోకి రాలేదేమో. ప్రతిశనివారము భజనలు, పాటలు ఒకటేమిటి? భక్తులు రావటం, ఆశీస్సులు పొందటం...."

"పోనివ్వండి కొందరు వయసులో చేసిన పాపాలు కడుక్కోవాలని పరమ భక్తులుగా మారి పోతారు సంతోషం." అన్నాను. కాసేపుండి పిచ్చాపాటి మాట్లాడి వెళ్ళిపోయాడు.

"గోపాలంగార్కి స్వాతంత్ర్యం లభించినట్టుంది. మనిషి యెప్పుడు చూచినా భయపడుతూ తిరిగేవాడు." అన్నది శ్రీమతి. ఆ తరువాత గాడిలో పడిన జీవితం, మనము వేసుకున్న ప్రణాళికలే మనకు గుర్తుండవు. ఇక ఇరుగు, పొరుగుల గురించి ఆలోచించే సమయము యెక్కడ ఉంది.

నెల రోజులు గడిచాయి. సైదాబాద్ కాలనీలో తెలిసినవారు ఉంటే వెళ్ళి వస్తున్నాను. దారిలో జనము గుమికూడి ఉన్నారు. జనములో నుండి కోరస్‌గా గీతం వినిపించింది.

జయజయ వెంకట రమణా!

జయజయ పాపహరణా!

చప్పట్లతో తాళాలు వేస్తున్నారు. చిరుతలు వాయిస్తున్నారు. వాయిద్యాలు వినిపించాయి. సన్నగా మంజీరాలధ్వని కూడా వచ్చింది.

కలియుగమున వెలసిన దేవుడెవ్వరు?

రాగయుక్తంగా ప్రశ్నించిందో కంఠము. వెంటనే కోరస్‌గా జవాబు వచ్చింది.

భక్తులబ్రోచే వెంకటేశ్వరుడు.

జయ జయ వెంకటరమణా! జయ జయ కరుణా భరణా! పాట తారాస్థాయినందుకుంది అప్పుడు పరిసరాలను చూచాను. వీధిలోని స్త్రీలు, పురుషులు గుమ్మాలలో నిల్చున్నారు. స్త్రీల చేతిలో బియ్యపు పళ్ళెం, పురుషుల చేతిలో చిల్లర డబ్బులు కనిపించాయి. ఒక్కసారి వాయిద్యాలు ఆగిపోయాయి.

వెంకటేశా! తిరుమలేశా! శ్రీనివాసా?

అన్నదో కంఠము.

"జరగండి....జరగండి భగవాన్‌గారి దర్శనము అందరికి కావాలి." ఆ గొంతు విని సినిమా విలన్ సత్యనారాణగారు ఇక్కడికెలా వచ్చారు అనుకున్నానుగాని, ఓ సన్నగా, పీలగా ఉన్న భక్తుడు జనాన్ని అదరగొట్టాడు. అప్పుడు స్పష్టంగా కనిపించింది. పసుపురంగు పట్టువస్త్రాలు ధరించినతను, మెడలో చేమంతుల మాల రుద్రాక్షమాల,తలకు పట్టురుమాలు చుట్టుకున్నాడు. రెండుచేతులకు పూలదండలు కట్టుకున్నాడు. ముచ్చటగా తీర్చిన నామాలు. ఒక చేతిలో చిరుతలు, ఒక చేతిలో హుండీ వున్నాయి. చేతిలో తంబూర గనక ఉంటే నారదుడని భ్రమపడే వారు జనము. ఏదయినా షూటింగ్ జరుగుతుందా ఏం? అనుకున్నాను. అతని వెన కాల హార్మోనియం పెట్టె మెడకు వేసుకున్న మరో ఆసామి కనిపించాడు.అతన్ని చూడగానే ఆరవతంబి అని గ్రహించవచ్చు. మరొకతను తాళాలు పట్టుకున్నాడు. ఒకతను వీపున గోతాం మోస్తున్నాడు,మరో యువకుడు కాళ్ళకు గజ్జెలు కట్టుకుని,చేతిలో భజన పుస్తకం పట్టుకుని నిల్చున్నాడు. మధ్యలో నిలబడిన వ్యక్తి భగవాన్ అయి ఉంటాడని ఊహించాను.

"మహాజనులారా! శ్రీ వెంకన్నబాబు భగవాన్‌గారు, ఈ పూట పాదయాత్ర చేస్తూ మన వీధి పావనము చేయటం మన అదృష్టము. ఒక్కొక్కరే వారిని తాకకుండా నమస్కరించి వారి ఆశీస్సులు పొందండి—ఆఁ....అన్నట్టు ఉట్టి చేతులతో పసిబిడ్డలను భగవంతుడిని చూడకూడదని అంటారు. డబ్బని కాదు, ఒకపువ్వు ఫలము ఏది తోచినా ఇవ్వండి...." ఒక లుంగీ ఆసామి అనౌన్స్‌మెంట్ చేశాడు. నేనుఉలిక్కిపడి చూచాను. భగవాన్‌గా పరిచయమయిన వారు వెంకన్న బాబే, సందేహము లేదు. ముఖానికి చందనము పట్టించడం మూలాన వెంటనే గుర్తించలేదు.ఆశ్చర్యంతోచూస్తుండగానే, స్త్రీలు బియ్యం పళ్ళాలతో ముందుకు వచ్చారు. వీపున గోతాం మోస్తున్న మనిషి గోతాం క్రిందికి దించాడు. వెంకన్నబాబు బియ్యం ముట్టుకుని, అయిదారు గింజలు చేతిలోకి తీసుకున్నాడు. మిగతావి గోతాంలో పోశారు. ఆవిడ సాష్టాంగపడింది నడిరోడ్డులో. అతను చేతిలోని బియ్యం గింజలు ఆమె తల పైన వేశాడు.

"స్వామీ! మీ పాదధూళి మా ఇంట్లో పడాలి, మా ఇల్లు పావనము కావాలి,"అంజలి ఘటించి నిల్చుంది ఆమె.

ఇందాకటి అనౌన్సర్ రాకెట్టులా దూసుకు వచ్చాడు.

"మహాజనులారా! మాకు దర్శనము ఇవ్వండి. మా ఇల్లు పావనము చెయ్యండి! అంటూ అర్థిస్తే రావడానికి శ్రీవారు అల్లా

టప్పా మనుషులు కారు. ఏ ఇంట క్యం
పూజా పునస్కారాలు జరుగుతాయో. దీప,
ధూప నైవేద్యాలు ఆ శ్రీనివాసుకి సర్పి
స్తారో, వారు శ్రీవారి దివ్యదృష్టికి యె ండో
వచ్చారు. అడగకుండానే వారిల్లు పా వము
చేస్తారు. అడిగి వెలితి పడకండి.'' తవి
గంభీరమైన విజ్ఞాపనము విన్న వము
వెనక్కు తగ్గారు. వెంకన్న బాబుగారు, డు
అడుగులు వేశారు. బిల. బిల మంటూ పది
మంది స్త్రీ పురుషులు వచ్చి, బియ్యంగో లో
పోసి, డబ్బులు హుండీలో వేసి, నమః రిం
చారు. వెంకన్నబాబు అపర వెంకటేశ్వ కిలా
ఆశీర్వదించాడు. పిల్లల్ని తెచ్చి అతని వాల
మీద వేశారు.

''అపచారం .... అపచారం ....'' అనె స్ర్
పరుగులమీద వచ్చి వారిని దూరంలాగా .

''బాలలు బ్రహ్మస్వరూపులు. వారు వారు
కావునే అస్పృశ్యులుగా దూరం నిఁ లేక
పోయారు... శాంతిః శాంతిః'' ఆయన రయ
హస్తము చూపారు. కాస్తముందుకు డితే
నాలాంటి వాడిని వెంకన్నబాబు గుర్తిస్తా మో
చూద్దామని ఒక్కడుగు ముందుకు ను.
భక్త బృందం ఒక్క నెట్టు నెట్టింది. పడ
బోయి వమ్మ. నేను ఆపుకున్నాను.

''అచ్చు ఆ భక్తవత్సలుడే దిగి వచ్చి
నట్టుంది.''


''అదే కాదు. ఆయన ఆశ్రమ ంలో
అడుగు పెడితే చాలునట. యెక్కడలేని శాం
తత ఆవహిస్తుందట.''

''పిల్లలకు యెలాంటి జబ్బులయినా సరే
ఆయన ఆశీర్వదిస్తే చాలునట ఊడే నట్టు
పోతాయట.''

''అసలు ఆయుష్షులేనివారు వెడితే లుట
అసలు ఆశీర్వదించడట. కళ్ళ నీళ్ళ పె కుని
'ఆ జగద్రక్షకుడే నిన్ను రక్షించుగాక,' టా
డట.''

''అంత యెందుకు మా ప్రక్క ంటి
పిన్నిగారి తోడికోడలు అన్నకొడుకు బా రిది
చెల్లెలి ఆడబడుచుకు వివాహము కా ట.
శ్రీ వెంకన్నబాబు భగవాన్‌గారు విభూతి చ్చా
రట. నెల తిరక్క మునుపే సంబంధ కుది
రిందట.''

''అంతేకాదు. మాకు పాలుపోసే ము
రయ్య భార్య అన్నకోడలి, చెల్లెలి భర్త ఏమ
వరం ట్రాన్స్‌ఫర్ అయ్యాడట. ఈ మన



విభూతి పెట్టగానే మళ్ళీ హైద్రాబాద్ వచ్చే
శాడట.'' అని ఆడవారి అపూర్వ సమ్మక
ముతో మాట్లాడే మాటలు వినిపించాయి. విసు
గొచ్చి మొగవారున్న చోటికి యెలాగో అలా
చేరుకున్నాను.

''అవన్దా పెరుమాళ్లకు మారు అనుకో''
ఒక అరవ సోదరుడు సెలవిచ్చాడు.

''అవును మా మూడిళ్ళవతలి శర్మగార
బ్బాయికి ఉద్యోగం చేయించారు బాబుగారు.''

అందరూ బంధువుల గురించి, తెలిసిన
వారి గురించే చెబుతున్నారు. ప్రత్యక్షంగా
తమకు జరిగిన ఉపకారము చెప్పటం లేదు.
మళ్ళీ వెంకన్న బాబు వైపు చూచాను. ఆయ
నకు యెదురింట్లో పాదపూజ జరుగుతోంది.
వెండి పళ్లెంలో వున్న అతని పాదాలు అతడు
కడుగుతున్నాడు. ఆ గృహిణి నీళ్ళు పోస్తుంది.
అక్కడ ఉండి వెంకన్న బాబును చూడటం
కుదరని పని. అందుకే జనము ముందుకు
సాగాక, నేను బస్టాప్ వైపు వచ్చాను. నెల
రోజులలో వెంకన్నబాబు మాంత్రిక, తాంత్రిక
శక్తులు నేర్చాడా అంటే నమ్మలేని విష
యము. కాశీమజిలీ కథల్లోలాగ యెవరయినా
ప్రత్యక్షమయి ఈయన నాలుక మీద ఏమ
యినా వ్రాశారా?

ఇంటికి వచ్చి విషయమంతా నా శ్రీమతికి
చెప్పాను.


''గుడ్డెద్దు చేనులో పడ్డట్టు ఇదేం జన
మండీ! భగవంతుడు ఉన్నాడని నమ్మితే
పరవాలేదుగాని, కనిపించిన ప్రతి మనిషిని
భగవంతుడని పూజించడం ఏమిటి?''

''మరదేనోయ్ మనము సాధించిన
ప్రగతి. కొన్నాళ్ళ క్రితం పట్టణానికో చిన్న
దేవుడు ఉండేవాడు. ఆ తరువాత ఊరికి
ఒకరు, ఇప్పుడు వీధికి ఒకరు అవుతారు.''
అన్నాను. మా వీధి చివర్లో ఓ స్త్రీ వుంది.
ఆమె శివభక్తురాలు. ప్రతీ సోమవారం

మంత్రాలు వేస్తుంది. తాయిత్తులు కడుతుంది. మనుషులు శాస్త్రంపట్ల అపనమ్మకం ఏర్పరుచుకుంటున్నారు యెందుచేత? ఇచ్చే మందులు కల్తీ అనా, లేక వారి మనసుల్లో ఉన్న పాప భీతా? ఏదీ అర్థం కావటం లేదు. అందుకే ఆ విషయము గురించి యెక్కువ ఆలోచించలేదు. మరో నెల గడిచింది. వెంకన్నబాబు గారింట్లో ఒక వాటా ఖాళీ అయింది. మాకు తెలిసిన అబ్బాయి అది కావాలని వెడితే, అక్కడివారు 'కుటుంబానికే ఇస్తాను.' అన్నారట. గోపాలం నా దగ్గరకు తీసుకుని వచ్చాడు.

"నాకు అన్నింటికి దగ్గరగా ఉంటుంది సర్. యెలాగయినా చెప్పి ఇప్పించండి" అని బ్రతిమాలాడు. అతనికి ఇల్లు ఇప్పించేకంటే ముఖ్యంగా నాకు అతని ఆశ్రమము చూచి, ఆయనలో దైవత్వం యెలా ప్రవేశించిందో తెలుసుకోవాలని ఉంది. అందుకే ఆదివారం పొద్దుటే వెళ్లాను. వెంకన్న బాబు ఓ నల్గురి మనుషులను కూర్చోబెట్టి ఏదో ఆదేశం ఇస్తున్నాడు. నన్ను చూచి ముఖం ప్రసన్నంగా చేసుకుని యెదురు వచ్చాడు.

"రావోయ్ వాసూ!....రా. చూచి చాలా రోజులయినట్టుంది." ఇద్దరం వెళ్ళి వరం




లో కూర్చున్నాము. చుట్టూ చూచాను. ల మొక్కలతో ఆశ్రమములాగే ఉంది. రంగా పునాదులు కనిపించాయి.

"అక్కడ ఇల్లు కడుతున్నారా?"

"అబ్బే, లేదయ్యా, ఆ స్వామికి మంది ము కడుతున్నాము. నేను కాదు, భక్త ందము." అన్నాడు అదోలా నవ్వుతూ.

"మీరు చాలా స్వల్పకాలములో సంసార జాటం వదుల్చుకున్నారండీ. మీరు ప్రజ ను యెలా ఆకట్టుకున్నారో మొన్న సైదా దులో చూచాను." అన్నాను.

"ఓ.... అదా.... అంతా ఆ స్వామి దయ" అన్నాడు. ఆయన మొదటే వేసిన రెండు గదుల్లో, వరండాలో ఆయన కుటుంబం ఉంటుంది.

"రా కాఫీ తాగుదాం. ఇక్కడికి వచ్చినా రమాదేవి కాఫీ మరచిపోలేను" అన్నారు. అతని మాటల్లో అతిశయోక్తి కనిపించలేదు. వచ్చి మళ్ళీ కూర్చున్నాము. అతని కూతురు కాఫీ తెచ్చింది.

"చెప్పారు కారేం? అసలు మీరింత మహత్తు యెలా సంపాదించారో వినాలని ఉంది."

"అంతా వాడి దయ," పైకి చూచి నమస్కరించాడు. నేను అక్కడ కూర్చున్నంత సేపు ఎవరో ఒకరు వస్తూనే ఉంటారు. ఏదో ఒకటి తీసుకు వస్తూంటారు. అతనికి అన్ని వస్తువులూ సమృద్ధిగా దొరుకుతున్నాయి. నేను వచ్చిన విషయము చెప్పాను.

"నీకు మంచివారన్న నమ్మకం వుంటే ఇవ్వు వాసూ! నాకేం అభ్యంతరం లేదు" అన్నాడు. నేను బి. ఎ. పాసయిన కొత్తలో ఆరు నెలలు ఉపాధ్యాయుడుగా చేసిన అనుభవము ఉపయోగించి కూడా అతని నుండి అసలు విషయము రాబట్టాలని చూచి ఓడిపోయాను. ఆదివారం ఒక్కరోజు ఇంట్లో ఉండకూడదా అని దెబ్బలాడే శ్రీమతి గుర్తుకు వచ్చి లేచాను. అన్నింటికి అతను 'ఆపరాత్పరుని దయ' అనో, 'ఏడుకొండలవాడి కృప' అనో అంటుండేవాడు. నన్ను సాగనంపుతూ కూడా అందరి రక్షణ ఆ భగవం


సెక్సు విజ్ఞానార్జనకు మొదటి మెట్టు

## వాత్స్యాయన కామసూత్రాలు

ధనికొండ రచన

ప్రపంచ ప్రసిద్ధిగన్న వాత్స్యాయన కామసూత్రాలను ఎంతో శ్రమించి, ఎన్నో యితర భాషాగ్రంథాలను పరిశీలించి ప్రఖ్యాత రచయిత శ్రీ ధనికొండ వ్రాశారు.

ఎటువంటి స్త్రీని ఏ ఆలింగన, చుంబన, రతివిశేషాలతో తృప్తిపర్చవచ్చునో దీనిని చదివితే తెలుస్తుంది. చిత్తినిజాతి రతి పద్మినీజాతి చుంబన, అస్తినిజాతి ఆలింగనము, శంఖినిజాతి ముఖరతివంటి ఎన్నో మర్మవిషయములు చక్కగా వివరించే శాస్త్రీయశృంగార గ్రంథము. దీనిని ప్రతి స్త్రీ, పురుషుడు చదివి తీరవలసినది.

కొన్ని ఫుల్ పేజీ ముఖ్య చిత్రములు గల పుస్తకం వెల: రు. 10/-

పోస్టేజి అదనము. ఇటువంటి గ్రంథము తెలుగులో మున్నెన్నడు వెలువడలేదు.

బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు-600 001. ఫోన్: 29868

తుపీ మీద పెట్టేశాడు.

ఇంటికి వచ్చేసరికి భోజనాల సమయము అయింది. భోజనంచేసి రెస్ట్ తీసుకుందా మనుకుంటుండగా గోపాలం వచ్చాడు. అతన్ని చూడగానే కోపం వచ్చేసింది. సమయా సమయం పాటించకుండా వస్తారు.

"మీరు విశ్రాంతి తీసుకుంటారా.. ఆఁ. ఏం లేదు. మన వెంకన్నబాబుగారు పరో నల్గురిని పోగు చేశాడు. వాళ్ళంతా ఆయన మహత్తు గురించి చాటుతూ, వీధి వీధినా ప్రచారము మొదలు పెట్టారు. వారందరిని నేను యెరుగుదును. ముత్తుస్వామి అని పటోరియస్ ఫెలో...." నాకు గుండెలో చూచిన అరవ ఆసామి గుర్తుకు వచ్చాడు.

"మాట్లాడరేమండీ వాసుగారూ! ఇది మోసము కాదా"

"మోసమే, కాని మన దేశంలో ఉండే విశ్రాంతగా బ్రతికే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒకటి వేషము, రెండోది మోసము. దానికి విరుగుడు మన దగ్గర లేదు" అన్నాను.

"వాకయితే వెళ్ళి వారికి యెదురుగా నిల్చి నిజం చెప్పాలనిపిస్తుంది".

"అనిపిస్తుందేగాని ఆచరించలేము. యెందుకూ మనము ఇంకా ఇలాంటివి ఎదిరించే పరిస్థితికి రాలేదు గోపాలం. ఒక పు సాంప్రదాయాలు అంటూ ఓ వర్గం. వాటిని కాల్చండి కూల్చండి అంటూ మరో వర్గం. సామాన్య ప్రజలను ఒత్తిడి చేస్తున్నారు. ఏది మంచి, ఏది చెడు నిర్ణయించుకోలేక, ఉక్కిరి, బిక్కిరి అవుతున్నారు. విప్లవం, విచ్చలవిడితనము, వ్యక్తిగత ద్వేషాలు ఒకే కోవలోకి వచ్చాయి. ఒక నిర్దిష్టమైన భావము లేని ప్రజలు నువ్విప్పుడు ఏది చెప్పినా వినరు. పైగా నిన్నే తిడతారు...." నా మాటలు మధ్యలోనే త్రుంచింది రమ.

"అది కాదండి, అతనిలో ఏదో మహత్తు ఉండవచ్చు. మా స్నేహితురాలు వెడితే ఆమె సమస్యలన్నీ చెప్పాడట వెంకన్నబాబు."

"చూడు రమా, కావాలంటే నువ్వు వెళ్లు. నీ మనసులో ఒక కోరిక, కాకపోతే సమస్య తీసుకో. అతను 'బిడ్డా ఏమిటి నీ కష్టం?' అనగానే. ఆ మార్దవికి కరిగిపోయి, విషయాలు చెప్పక, ఒక ప్రయోగం చెయ్యి. 'స్వామీ! సర్వజ్ఞులు మీకు తెలియనిదేముంది?' అను, అప్పుడు అసలు రంగు బయటపడుతుంది."

"యెలా?" రమ గోపాలం ఒకేసారి అడిగారు,

"ఏముంది మీరు నోరు విప్పకపోతే అతను నోరు విప్పలేడు వచ్చినవారి ముఖము చూచి. 'నువ్వు కష్టాల్లో కాలిపోతున్నావు' అంటాడు.

"అవును ప్రతివాడు ఏదో కష్టాలలో కాలిపోతూ ఉంటేనే భగవంతుడు, మాంత్రికులు గుర్తుకు వస్తారు." అన్నాడు గోపాలం.

"అది నిజమే. ఆ క్షణంలో మనము విచక్షణ మరిచిపోతాము."

"అరే మనసులో మాట చెప్పాడే" అని మురిసిపోతాం.

మిగతా కష్టాలు ఏక బిగిన ఏకరువు పెడతాము. అతను మనకు అప్పీలింగ్‌గా ఉన్నవి రెండు మూడు మననము చేసుకుని వాటినే తన వాక్చాతుర్యంతో తిరిగి చెబుతాడు."

"ఏమండోయ్ మీ వివరణ చూస్తే మీరో మహా యోగి అయి మా పాపాలు దూరం చేసేలా ఉన్నారు" రమ నవ్వింది.

"నేను చెప్పింది నీకు నవ్వులాటగా ఉందా? కావాలంటే ప్రయోగము చేసి చూడు."

"అక్కరలేదులెండి. నాకు తోచినది అంతే, కాని దీన్ని అరికట్టే మార్గమే లేదా?"

"ఉంది. కాని ఆచరణ చాలా కష్టం. తేలికగా నమ్మలేరు జనము. వారిని నమ్మించగలిగి, వారి హృదయాలకు హత్తుకునేలా ఈ మోసాన్ని వివరించాలి. అంత ఓపికా, తీరికా మనకు ఉండవు."

"ఇదిలా సాగిపోవలసిందేనా?"

"ఇదో ముళ్లకంపలాంటి వ్యవస్థ. ఒక దానితో ఒకటి ముడిపడి ఉంటుంది. ప్రజలకు మన ప్రణాళికల మీద, నిజాయితీ మీద నమ్మకం కలుగాలి. తినే ఆహారం, మందులు కల్తీ లేనివనే భావము కలుగాలి. అన్నింటి కంటే ముఖ్యం నాల్గు మాటలు చెప్పేటప్పుడు కనీసం ఒక్క విషయము ఆచరించాలి. సిద్ధాంతాలు మీకు, అనుభవాలు మాకు అంటే పరిస్థితి ఇలాగే ఉంటుంది" అన్నాను.

నిజమే కదా! యెప్పుడూ ఏదో ఒక వుత్సవం దేవుడి పేరు మీదుగా చేస్తుంటారు. అతనికి చెముడు వచ్చిందని, రికార్డులు, మైకులలో పాటలు, మరో వైపు వెంకన్న బాబులాంటి వారు బ్రతుకుతెరువు కోసం మామూలు ప్రజలను దోపిడి చేస్తున్నారు. కారణం ఏమిటి అన్నవాడికి రెండు ఆస్ప్రో మాత్రల అవసరం ఉంటుంది. పెద్ద చేప చిన్న చేపను మింగితే, చిన్నచేప చిట్టి చేపను మింగుతుంది. ఇదే బ్రతుకుతెరువు సిద్ధాంతం.

★


# శ్రీ బాలాజీ వైద్యశాల



**డా॥ పి. కుమారస్వామి దేవర**

**మార్వాడి గుడి వద్ద; ఫోన్ : 55 , తెనాలి (ఏ. పి.)**

**బ్రాంచి : 9-D, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.**

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నములు, కుష్ఠు - బొల్లి, చర్మవ్యాధులు, హెర్నియా (గిలక), పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. ఉబ్బసం, క్షయ, ఆయాసం, దగ్గులకు ఉచిత వైద్యం—రండి.

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ బాగుచేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను.